సంచిక 4, సంపుటి 5 సెప్టెంబరు 2011

శ్రీ రామ చంద్ర మిషన్®

# India ECHOES
ONE WORLD ONE HUMANITY

సభ్యులకు మాత్రమే



## మాస్టర్ మలేషియా పర్యటన, జూన్ 22 – 27, 2011

మాస్టర్ గారు 22 జూన్ మధ్యాన్నం మలేషియాకు సింగపూర్ నుండి వచ్చారు. మలేషియా లోని మిషన్ క్రొత్త ఆశ్రమాన్ని ప్రారంభించడానికి ఎయిర్ పోర్ట్ నుండి సేరుగా క్లాంగ్ కు పెళ్ళారు. మాస్టర్ అక్కడకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉన్నారు. అక్కడ ఉన్న 200 మంది అభ్యాసీలను సంబోధించి మాట్లాడి పెంటనే సత్సంగాన్ని నిర్వహించారు. వారు ఆ రాత్రి ఆశ్రమంలో గడిపి మరునాడు ఉదయం ఆశ్రమానికి కొద్ది దూరంలో, సెమినార్ ను నిర్వహిస్తున్న ప్రీమియర్ హోటల్ కు పెళ్ళి అభ్యాసీలను కలుసుకున్నారు. హోటల్ లో బస చేయడం ఆయన వయస్సు దృష్ట్యా శారీరికంగా వారికి అసౌకర్యమయినప్పటికీ , మాస్టర్ సెమినార్ అయ్యేంతవరకూ అక్కడే ఉండడానికి నిర్ణయించుకున్నారు.

23 సాయంకాలం సత్సంగం 5 గంటలకు ప్రారంభమవ్వవలసి ఉండగా మాస్టర్ గారు, అభ్యాసీలను కలుసుకుని, ఏర్పాట్లను పర్యవేక్షించడానికి ఆత్రుతతో 4.15 కల్లా హాలుకు వచ్చారు. అభ్యాసీలకు ఆనందాన్ని కలిగిస్తూ సత్సంగాలను అన్నింటినీ వారే నిర్వహించారు. లిఫ్ట్ నుండి హాల్ కు మాస్టర్ నడచి వస్తూ పిల్లలను అందరినీ ప్రేమతో ఆదరంగా పలకరిస్తూ వచ్చారు. సెమినార్ ప్రసంగాలతో సమాపేశాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కూడి ఉంది. "ఒకే హృదయం, ఒకే మానవాళి " నినాదాన్ని ఈ సెమినార్‌కు ప్రధాన అంశంగా ఎంపిక చేయగా అయిదుగురు వక్తలు సో. కృష్ణ, సో. సంతోష్‌ఖాంజీ, సో. కమలేష్ పటేల్, సో. కంబీజ్, సో. సత్బీర్‌లు ఆలోచనను ప్రేరేపించే విధంగా మాట్లాడిన సమాపేశాలకు మాస్టర్ గారు స్వయంగా హాజరయ్యారు.

మలేషియన్ ఆశ్రమంలో 26 తేదీ ఆదివారం ఉదయం చివరి సత్సంగాన్ని మాస్టర్ నిర్వహించారు. ఆ రోజునే అభ్యాసీలందరూ వ్యక్తిగత సిట్టింగ్ లు తీసుకోవడం కూడా జరిగింది. మరునాడు జూన్ 27 తేదీ ఉదయం మాస్టర్ చెన్నై కు బయలుదేరారు.

<u>ఈ పర్యటన సంధర్భగా మాస్టార్ గారి సంభాషణలలోని సంకలనం చేసిన కొన్ని వాక్యాలు:</u>

♦ఎటువంటి సందేహాలూ, కోరికలూ లేనందున తానెల్లప్పుడూ సంతోషంగా ఉంటానని అంటూ మానవులను దుఃఖానికి గురి చేసేవి ఈ రెండే అని అన్నారు.

♦ మాస్టర్ గారిని ఒక అభ్యాసీ ఆయన అందరికీ అందుబాటులో ఉండడాన్ని గురించి ప్రశ్నించగా, అందుకాయన " సేను అన్నింటికీ – అన్ని పేళలా అందుబాటులో ఉంటాను!" అని స్పష్టీకరించారు.

♦ మానవులకు ప్రేమ అంటే ఏమిటో తెలియదని, బాబూజీ మహరాజ్ అంటూండేవారు. ప్రేమసేది కేవలం సృష్టికర్తకు, సృష్టించబడిన దానికి మధ్య మాత్రమే ఉంటుంది కానీ సృష్టించబడిన వాటి మధ్య ఉండదు. సృష్టింపబడిన వాటి మధ్య ఉండేది కేవలం పరస్పరంగా ఆధారపడటం, స్నేహం మాత్రమే. వాటిసే మనం ప్రేమ అనుకుని పొరపాటుగా అర్థం చేసుకుంటూంటాం.

♦ పేదన లేకుండా ఎవరూ ప్రేమించలేరు. ప్రేమ అంటేసే పేదన. పేదన లేని చోట ప్రేమ కూడాఉండదు .

♦ ఆనందమసేది ఈ ప్రపంచానికి సంబంధించినది కానే కాదు, అది ఒక స్థితి. ఉల్లాసం అనేది కూడా స్థితి కాదు, సంతోషంలా అది కూడా ఒక అనుభూతే. ప్రేమ అనేది తల్లీ–బిడ్డల మధ్య ఉండే అనుబంధంలా ఒక వ్యక్తికీ తన సృష్టికర్తకూ మధ్య ఉండే సంబంధం యొక్క తత్త్వం.







## జూన్ 27 – జూలై 20, 2011 చెన్నై

మాస్టర్ గారికి చెన్నై విమానాశ్రయంలో అభ్యాసీలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. మాస్టర్ అక్కడ నుండి నేరుగా మణపాక్కం ఆశ్రమానికి వెళ్ళారు. వారు కాటేజ్‌కు చేరుకోగానే 'ప్లగ్‌లో పెట్టి ఛార్జ్ చేసినట్లుగా నేను నూతనోత్సాహాన్ని పొందిన అనుభూతి చెందాను". అని అన్నారు.

జూలై 1 వ తేదీకి ముందుగా మాస్టర్ కొన్ని వివాహాలు జరపవలసి ఉండగా, "ఈ రోజు పెళ్ళిళ్ళు ఏమైనా చెయాల్సి ఉందా " అని అడిగారు. వివాహాలు ఈ రోజు కాదని శుక్రవారం నాడు చెయాల్సి ఉందని వారికి చెప్పడం జరిగింది. ధ్యాన మందిరంలో సత్సంగం నిర్వహించి చాలా రోజులు అయినట్లుంది కదా? అంటూ సత్సంగాన్ని నిర్వహిస్తానని అన్నారు. ఇది అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కారణంగా ఉదయం నడక, ఈ-మెయిల్స్ ను చూసుకోవడం, ఇద్దరిని ప్రిఫెక్ట్లుగా తయారు చేయడం వంటి పనుల తరవాత అల్పాహారం తీసుకుని సత్సంగానికి సిద్ధమయ్యారు. మాస్టర్ తన పడకగది నుండి కార్యాలయానికి వేగంగా నడవడాన్ని, ఎన్నో పనులను పూర్తి చేయడం చూస్తే అద్భుతమనిపించింది.

ఉదయం మాస్టర్ వద్దకు ఒక సోదరుడు వచ్చి ఒక ముఖ్యమైన పనిపై తాను బయటకు వెళ్లవలసి ఉన్నదని అన్నాడు. మాస్టర్ గారు "ఆలస్యంగా వెళ్ళడం కంటే ముందుగా వెళ్ళడం ఎప్పుడూ విజ్ఞతే అవుతుంది" అని అన్నారు.

మాస్టర్ వద్దకు వచ్చిన ఒక అభ్యాసీ దంపతులు తాము ఒక బిడ్డను దత్తతకు తీసుకున్నామని తెలిపారు. మాస్టర్ అందుకు సంతోషిస్తూ "పిల్లలను దత్తత తీసుకున్న వారిని నేను ప్రేమిస్తాను. ఈ ప్రపంచంలో తన వారంటూ లేని పిల్లలు ఎందరో ఉన్నారు. వారిని దత్తత స్వీకరించాలని నేను ఎల్లప్పుడూ కోరుకుంటాను. కానీ ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలకు వారిని తాము దత్తత తీసుకున్నామనే సంగతిని పెద్దలు చెప్పకూడదని మాస్టర్ అన్నారు. పసి వయస్సు నుండీ కూడా అ విషయాన్ని వారికిచెప్పకూడదు. అలా చెప్పినట్లయితే వారి మనసుల్లో ఏదో ఒక విధంగా ఆ మాటలు ముద్రలు వేస్తాయి. ఆ బిడ్డను మీ సొంత బిడ్డలా చూసుకోవాలని అన్నారు. తరవాత జరగబోయే సత్సంగానికి ఆ దంపతులు హాజరయ్యేందుకు వీలుగా ఆ బిడ్డను ఎవరైనా చూడాలని మాస్టరన్నారు.





## గురుపూర్ణిమ – 2011 జూలై 15 శుక్రవారం

మాస్టర్ ఉదయాన్నే తయారయ్యి మొదటగా అశ్రమంలో, నిర్మాణం పూర్తయిన లైబ్రరీతో కలిపి ఉన్న కొత్త ఆడిటోరియం భవనాన్ని ప్రారంభించారు. అక్కడ నుండి తరవాత ధ్యానమందిరానికి 7 గంటల వెళ్లి సత్సంగాన్ని నిర్వహించారు. అభ్యాసీలతో ధ్యానమందిరం నిండిపోవడమే కాకుండా పక్కనే ఉన్న డార్మిటరీలు కూడా అభ్యాసీలతో నిండి ఉన్నాయి.

ఆ రోజు సాయంకాలం సోదరులు కుమరేష్, గణేష్‌లు ధ్యానందిరంలో ఒక వయొలిన్ కార్యక్రమాన్ని ప్రదర్శించారు. మాస్టర్ గారు మొదటగా ఈ కార్యక్రమాన్ని CCTV ద్వారా చూశారు కానీ కార్యక్రమం మంత్రముగ్ధులను చేసే రీతిగా ఉండడంతో అభ్యాసీలకు, కళాకారులకు సంతోషాన్ని కలిగిస్తూ వారు ధ్యానమందిరానికి వచ్చారు. ఆ పౌర్ణమి రోజు రాత్రి మరువలేనిదిగా ఉంది. మాస్టర్‌గారు అభ్యాసీలతో కలసి ఈ కార్యక్రమాన్ని ఆస్వాదించారు. పవిత్రమైన ఈ రోజు ముగింపుకు ఆ కార్యక్రమం సరైనదిగా ఉన్నదనడంలో ఆశ్చర్యం లేదు.







## జూలై 26 – 29, 2011 తిరుప్పూర్

జన్మదిన వేడుకలు 25 తో ముగిసిన తరవాత మాస్టర్ గారు 29 వరకూ తిరుప్పూర్‌లో ఉండడానికి నిశ్చయించుకున్నారు. అభ్యాసీలు తమ తమ ప్రాంతాలకు వెనుతిరిగి వెళ్ళేముందుగా మాస్టర్ గారిని కలవాలని అనుకున్నవారందరినీ, ఆయన వీలైనంతవరకూ తన భౌతికసాన్నిధ్యంలో వారికి అవకాశం కలిగించినప్పటికీ అంత భారీ ఎత్తున జరిగిన భండారా తరవాత ఆయన అలసి ఉండడంతో వారికి విశ్రాంతి అవసరం అయ్యింది. నిర్దిష్టంగా ఒకసారి మాస్టర్ గారిలా అన్నారు. "నేను కలిసిన ప్రతీవారికి, కలవని ప్రతీ ఒక్కరికీ కూడా నేను ఇవ్వగలిగినంత ఇప్పటికే యిచ్చాను ."

మాస్టర్ ఒక అభ్యాసీ బృందంతో ఇలా అన్నారు. " మీరు ఇటువంటి భండారాకు వచ్చినప్పుడు వెనుతిరిగి వెళ్ళడానికి కంగారు పడకుండా కొద్ది రోజులు ఉండేటట్లుగా రావలసింది . సేద తీరీ విశ్రాంతిగా ఈ వాతావరణంలో వీలైనన్ని రోజులు ఉండేటట్లుగా రావాలి." అక్కడ ఉండే ఆధ్యాత్మిక వాతావరణం గురించి మాట్లాడుతూ ఒక అభ్యాసీ టెంట్లు తీసివేయగానే ఆ ప్రాంతమంతా ఖాళీ అయిపోయి విచారమనిపించిందని వాఖ్యానించాడు. అభ్యాసీలు వెళ్ళడం ప్రారంభించిన 24 వ తేదీ సాయంకాలం నుండే తాను ఈ భావనను అనుభూతి చెందానని మాస్టర్ అన్నారు.

ఉత్సవ సంధర్భంగా సేవలను చెయడానికి తనకు అవకాశం కలిగించినందుకు మాస్టర్‌గారికి ధన్యవాదాలను తెలుపుతున్న ఒక అభ్యాసీతో మాస్టర్ గారిలా అన్నారు, " సేవలను అందించడానికి సిద్ధపడిన వారికి సేవ చేసే అవకాశం తనంతట తానుగానే లభ్యమవుతుంది".

## చెన్నై జూలై 29 – ఆగష్ట్ 15, 2011

29 వ తేదీన మాస్టర్ గారు చెన్నై చేరుకుని నేరుగా మణపాక్కం ఆశ్రమానికి వెళ్ళారు. వారు అక్కడకు చేరుకోగానే యథావిధిగా ఆయనకు అక్కడ ఉండే పనులు మొదలయ్యాయి.

సహజమార్గ గత చరిత్ర గురించి మాట్లాడుతూ మాస్టర్ ఒక క్రొత్త పథకంతో ఆయన తీరిక లేకుండా ఉన్నానన్నారు. అందుకు సంబంధించి ఆయన తిరుప్పూర్లో ఒక క్రొత్త సందేశాన్ని ఇచ్చారు, "మనం జీవించి ఉన్నప్పుడు విషయాల మూలానికి వెళ్ళడానికి ఇష్టపడం, దానితో చాలా విషయాలను ఇప్పటికే శాశ్వతంగా మనం కోల్పోయాం. పలు దేశాలలో సహజమార్గ చరిత్రకు సంబంధించిన విషయాలను సేకరించడానికి ప్రయత్నం చేసిన అభ్యాసీలను ఆయన ప్రశంసించారు, యూరప్లో సహజమార్గ చరిత్రను గురించి యూరోపియన్లు మాస్టర్ గారిని అడిగి తెలుసుకున్నారు. ఆగష్ట్ 2–5 వరకూ ఆయన గాయత్రిలో ఉండి 6 వ తేదీ ఉదయాన మనపాక్కం ఆశ్రమానికి తిరిగి వెళ్ళారు.

ఆగష్ట్ 2 వ తేదీ రాత్రి 150 మంది విదేశీ అభ్యాసీలను రాత్రి భోజనానికై గాయత్రికి ఆహ్వానించారు. మాస్టర్‌గారి కుటుంబం అందరకూ పరిపూర్ణమైన అతిథి సేవలను అందించారు. మాస్టర్ గారిపై వార్ధక్యం చూపుతున్న ప్రభావాన్ని ఎవరైనా చూడగలరు. కుర్చీలో కూర్చోవడానికి, లేవడానికి, ఆయన పడుతున్న కష్టం చూస్తుంటే చాలా బాధ కలుగుతుంది. మాస్టర్‌గారు కుర్చీలో నుండి లేవడానికి ఒకసారి విఫలయత్నం చేస్తుంటే కొందరు అభ్యాసీలు చేయూత నివ్వబోయారు. అందుకాయన తనకు సహాయం వద్దని తనంతట తానుగా కుర్చిలో నుండి లేవడానికి ప్రయత్నం చేస్తున్నానని చెప్పారు.

అగష్ట్ 15 న మాస్టర్ మనపాక్కానికి తిరిగి వచ్చినప్పుడు ముంబై నుండి వచ్చిన అభ్యాసీలు అక్కడి ల్యాండ్ ప్రోజెక్ట్‌ను గురించి క్షుణ్ణంగా వివరిస్తుంటే ఆయన వివరాలను తెలుసుకోవడానికి ఎంతో శ్రద్ధ చూపారు. ఈ ప్రోజెక్ట్ సగమే పూర్తి అయ్యిందని అన్న ఒక సోదరుని మాటలకు స్పందిస్తూ మాస్టర్‌గారు ఇలా వ్యాఖ్యానించారు: ఏనుగు కుంభస్థలం కనిపిస్తున్నప్పుడు దాని తోక కూడా తప్పక కనిపిస్తుంది.

ఒకరోజు రాత్రి భోజనానంతరం ఒక సోదరి మాస్టర్‌గారిని తనకు కొంత సమయాన్ని కేటాయించవలసినది కోరగా మాస్టర్ " మీరు చూస్తున్నట్లుగా నేను చాలా అలసిపోయాను. నేనెలా ఉన్నానో మీరు చూసిన తరవాత మీరు మీ అభ్యర్ధనలను చెయ్యాలి" అని అన్నారు. ఇది మనందరకూ ఒక గుణపాఠమని చెప్పవచ్చును.

ఉత్సాహాన్ని గురించి మాటాలాడుతూ మాస్టర్‌గారు "ఏ రంగంలోనైనా సరే మొదటగా తీసుకోవలసిన అడుగు ఉత్సహాన్ని పెంచుకోవడం. సహజమార్గంలో బాబూజీ మహరాజ్ చెప్పినది కూడా అదే. కుతూహలాన్ని పెంచుకోవడానికి ముందుగా మనం దానిని మనలో ఒక భాగంగా చేసుకోవాలి." అంటే దానికర్థం మాస్టర్, మిషన్, మెథడ్ లను మనవిగా చేసుకోవాలి.

మాస్టర్‌గారు ఆగష్ట్ 13–15 తేదీలలో మనపాక్కం ఆశ్రమంలో జరుగుతున్న CIC - ZIC ల సమావేశంలో ప్రారంభ, ముగింపు కార్యక్రమాలకు హాజరయి ప్రసంగించారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా మనపాక్కం ఆశ్రమంలో సో. దురై ధ్యానమందిరం ఎదురుగా 150 మంది అభ్యాసీల, పిల్లల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసారు .

16 వ తేదీ న మాస్టర్‌గారు మిషన్ స్థల రిజిష్ట్రేషన్ నిమిత్తమై ఢిల్లీకి బయల్దేరారు. అక్కడ నుండి మరలా రానున్న కొత్త ప్రాజెక్ట్ రిజిష్ట్రేషన్ నిమ్మిత్తమై హైదరాబాద్‌కు బయలుదేరారు.

సంపుటి 4, సంచిక 5 సెప్టెంబరు 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్





ZiC/CiC Workshop

## చెన్నై, దక్షిణ జోన్ ZIC - CIC వర్క్ షాప్

ఆగస్ట్ 13– 15, 2011

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ , తమిళనాడు రాష్ట్రాల ZIC - CIC, లకు ఒక సమావేశం 13 – 15 తేదీలలో జరిగింది. మాస్టర్ గారు ఈ సమావేశాన్ని సిట్టింగ్ తో ప్రారంభించి తరవాత ప్రసంగించారు. ప్రిసెప్టర్లు మిషన్‌కు వాహకాల్లాంటి వారని వారు మాస్టర్ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్ళాలని అన్నారు, బాబూజీ దక్షిణాదికి వచ్చి ప్రాణాహుతి ప్రసారం గావించిన ఇరవై సంవత్సరాల తరవాత దాని ఫలితం మనకు కనిపించడాన్ని ఆయన గుర్తు చేసారు. ప్రిసెప్టర్లు తమ పనిని గంభీరంగా తీసుకోవాలని వారు అంకిత భావనతో సేవ చేసినప్పుడు మాస్టర్‌లా ఎదగడానికి అవకాశం వాళ్ళకు అందుబాటులో ఉంటుందని అన్నారు.

తరవాత GST ( Global Service Team ) ను పరిచయం చేసిన సో. కృష్ణ ప్రసంగించారు. ప్రిసెప్టర్ల ప్రాథమిక కర్తవ్యం ఆధ్యాత్మిక కార్యం పట్ల శ్రద్ధ వహించడమని మిగతా కార్యనిర్వహణా భాధ్యతలను వాలంటీర్లకు అప్పగించాలనీ అన్నారు. GST లోని వివిధ సభ్యులు తాము చేపట్టబోవు ముఖ్యవిధులను తెలిపారు తరవాత ప్రశ్నలకు జవాబులివ్వడం జరిగింది. ప్రోగ్రామ్ డెవలెప్ మెన్ట్, ట్రైనింగ్ డెలివరీ, కమ్యూనిటీ బిల్డింగ్, మెంబర్ సర్వీసెస్, ఫిక్స్‌డ్ ఎస్సెట్స్, ఆపరేషన్స్ మరియు కంటిన్యూయస్ ఇంప్రూవ్ మెన్ట్ బృందాలు ఇందులో ఉన్నాయి. ZIC - CIC లు తమ తమ కేంద్రాలలో ఈ సేవలను ఏ విధంగా అందించాలి అనే విషయం పై ఆ రోజంతా చర్చించుకున్నారు.

చివరి రోజున సో.రాజగోపాలన్ గారు ప్రిసెప్టర్లు తమ కార్యాన్ని ముందుకు ఎలా నడిపించాలని అనే విషయాన్ని మరల స్పష్టపరచారు. అన్ని జోన్లు, ముఖ్య కేంద్రాలు వచ్చే సంవత్సరానికి చేపట్ట బోయే ప్రణాళికను ముందుగా తెలపాలని అన్నారు. మాస్టర్‌గారు సమావేశాన్ని ముగిస్తూ ముందుగా మనం మానవత్వం కలిగి ఉండే మంచి మనుషులుగా మారాలని అన్నారు. మీరందరూ GST అయితే నేను వ్యక్తిగతంగా సేవలను అందించే ISI ( Individual Serving Individual ) అని అన్నారు . మీ తోటి వారిని ప్రేమతో ఆదరిస్తూ, మానవతతో, హృదయపూర్వకంగా సేవలను అందించాలని అన్నారు. మీరు నిర్మలంగా ఉన్నప్పుడే వారికి మంచిసేవలను అందించగలరని , అభ్యాసీ పట్లమీరు శ్రద్ధ వహిస్తే, మీ పట్ల వారు భాధ్యత వహిస్తారు అని అన్నారు .

## ఆఫ్రికా నుండి వచ్చిన అభ్యాసీలకు సెమినార్

ఆఫ్రికా దేశాల అభ్యాసీలకు 16 – 22 తేదీలలో దాదాపు అరవై మందికి సెమినార్ ను మొదటి సారిగా మనపాక్కం లో నిర్వహించారు. తరవాత వారందరూ తిరుప్పూర్‌కు బయలు దేరారు. ప్రసంగాలతో, వ్యక్తిగత సిట్టింగులతో, సత్సంగాలతో, వర్క్‌షాపులతో తీవ్రశిక్షణ ఇవ్వడం జరిగింది. ఆఫ్రికన్ సోదర సోదరీ అభ్యాసీల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వాటికి అనుగుణంగా ఈ కార్యక్రమాలను రూపొందించడం జరిగింది. పాల్గొన్నవారిలో చాలా మంది మాస్టర్ గారిని మొదటి సారిగా కలుసుకునేందుకు ఇండియా రావడానికి ఎన్నో నెలల తరబడి డబ్బుని ఆదా చేసుకుని వచ్చినవారే.

చాలా దేశాలు అంధకారంలో ఉన్నాయని అంటారు కానీ అక్కడ ఉన్న ప్రజల హృదయాలు అంధకారంలో ఉన్నాయి. ఆటవిక సాంప్రదాయాలు, మూఢనమ్మకాలు, మొదలైన వాటిని సమూలంగా తుడిచివేయాలని అన్నారు. ఏ మాత్రమూ భీతి చెందకుండా తమ హృదయాలలో వెలుగును తీసుకు రావడానికి ప్రయత్నించాలని వారిని కోరారు. ఒకే ప్రపంచం, ఒకే మానవాళిని సృష్టించడానికి ప్రయత్నించాలని మార్పు తీసుకురావడం ఒక్కటే మార్గమని అన్నారు.

సో. కృష్ణ "భిన్నత్వంలో ఏకత్వం" అంశం పై, సో. రాజగోపాలన్ సహజమార్గ ప్రత్యేక లక్షణాన్ని గూర్చి, సో. ఏ.పి. దురై, "పాత్రలు– బాధ్యతలు" అంశంపై మాట్లాడారు. ఈ ప్రసంగాలన్నీ ప్రేరణ కలిగించేవిగా ఉన్నాయి.

పాల్గొన్నవారిలో చాలా మంది మనపాక్కం నుండి తిరుప్పూర్‌కు బస్సులో ప్రయాణించారు. మాస్టర్‌గారి ఆదేశానుసారం వారు నాట్రంపల్లి ఆశ్రమం వద్ద మధ్యాహ్న భోజనానికై ఆగారు. సాయంత్రం అల్పాహారం కొరకు కృష్ణగిరి ఆశ్రమం వద్ద ఆగారు. సోదరీ సోదరులందరూ ప్రేమతో ఆదరింపబడ్డారు. ఈ ఆశ్రమాల సందర్శన అందరిలో అద్భుతమైన అనుభవాన్ని కలిగించింది.





తిరుప్పూర్‌లో సో. జేమ్స్, సో. మైకెల్ ప్రసంగించారు. మాస్టర్ తన ముగింపు ప్రసంగంలో “మనకు విభిన్న భాషలు ఉన్నాయి. కానీ మన మధ్య ప్రేమ ఉన్నప్పుడు భాష అనే అవరోధం ఉండదు. ప్రేమ ఉన్న చోట కళ్ళు మాట్లాడతాయి. అవునా కాదా?.... మనము మానవులుగా ఉంటూ భగవంతుడు మనకు ఇచ్చిన దానిని అనుభవిద్దాం – అదే మానవత్వము. మానవత్వం అంటే ప్రేమ, పంచుకోవడం, ఒకరి పట్ల ఒకరు శ్రద్ధ వహించడం. భగవంతుడు మన ద్వారా తన భాషను వ్యక్తపరుస్తాడనేది మనం గుర్తుంచుకుని దీనిని సిద్ధాంతపరంగా చెప్పడమే కాకుండా తప్పక ఆచరణలో చూపాలి. కానీ ఆయన భాష ఎమిటి? మౌనం. అది హృదయం నుండి హృదయానికి చేరాలి కానీ మేధస్సు నుండి మేధస్సుకు కాదు.”

ప్రతీ అభ్యాసీ వారి హృదయాలు సంపూర్ణంగా నింపబడుటమే కాకుండా మాస్టర్‌గారు ఇచ్చిన సందేశాలను వారి హృదయాలలోనికి తీసుకుని తద్వారా ఆ ప్రకాశంతో ప్రతీ మానవుని స్ఫురింప చేయడానికి వారికి వారే హృదయపూర్వకంగా తీర్మానించుకుని ఈ సమావేశం నుండి తిరిగి వెళ్ళారు.

## మాస్టర్‌గారి జన్మదినవేడుకలు

### భారతదేశంలోని కేంద్రాల సమాచారం

కోల్కతాలో జరిగిన కార్యక్రమాల్లో దాదాపు 275 మంది హాజరయ్యారు. భక్తిపాటలను ప్రేమతో ఆలాపించారు. అల్పాహారం తరువాత హిందీలో ఉన్న మాస్టర్‌గారి ప్రసంగాన్ని ప్రదర్శించారు. తరువాత మాస్టర్ గారు విదేశీపర్యటనలో ఉన్నప్పుడు తీసిన ఫోటోలతో కూడిన డి. వి. డీ. ని ఒక దానిని ప్రదర్శించారు. సాధన లోని వివిధ అంశాలపై ప్రశ్నలు అడగగా వాటికి కొత్తగా మిషన్లో అభ్యాసీలైనవారు కూడా జవాబులివ్వడం స్ఫూర్తిదాయకంగా ఉంది. “డౌన్ మెమొరీ లేన్” పుస్తకం పై ఒక క్విజ్‌ను ఏర్పాటు చేసారు. మధ్యాహ్న భోజనానంతరం సాయంకాలం సత్సంగం వరకూ అభ్యాసిలందరూ నిశ్శబ్దంగా ఉండి ఆధ్యాత్మిక వాతావరణాన్ని ఆత్మావలోకనం చేసుకున్నారు.

జోధ్‌పూర్ లో మూడు రోజుల కార్యక్రమాన్ని 190 మంది అభ్యాసీలు, పిల్లలకు ఏర్పాటు చేసారు. ధ్యానమందిరాన్ని శుభ్రపరచి అందంగా అలంకరించారు. భజనలను ప్రేమ, భక్తి శ్రద్ధలతో ఆలపించారు. సాధనలోని విభిన్న అంశాలపై కొన్ని రూపకాలను పిల్లలు ప్రదర్శించారు. మాస్టర్‌గారి ప్రసంగాల డి. వి. డీ. లను ప్రదర్శించారు. అభ్యాసీలందరూ తమ జీవితాల్లోని వాస్తవ పరిస్థితులను మార్చిన మాస్టర్‌గారి పట్ల తమ విధేయతను వ్యక్తపరచరారు. జీవితంలో సవాళ్లను, కష్టాలను, ఎదుర్కొనేందుకు మాస్టర్‌గారిని భక్తి–శ్రద్ధలతో విశ్వాసాలతో శరణు పొందాలనే ప్రేరణతో నూతనోత్సాహంతో తిరిగి వెళ్ళారు.

భిల్వారాలో “ప్రేమలో క్రమశిక్షణ” అంశాన్ని ఎంపిక చేశారు. దీనిపై మాస్టర్‌గారు మాట్లాడిన వాటిని పోస్టర్లుగా తయారు చేసి గోడలపై ప్రదర్శించారు. ఉదయం సత్సంగం భజనలతో, నాటికలతో, ఒక డి.వీ.డీ. ప్రదర్శనతో కొనసాగింది.

జైపూర్‌లో సాధనపై వివిధ అంశాలపై చర్చలను నిర్వహించారు. తదుపరి పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అక్కడ ఉన్న వారందరి హృదయాలను ఆకట్టుకున్నాయి. ఈ మూడు రోజుల కార్యక్రమాలకు దాదాపు 300 మంది అభ్యాసీలు, పిల్లలు హాజరయ్యారు.



జోధ్‌పూర్



జైపూర్



## సేవ ప్రాధాన్యత

జనవరి 10, 2010 న మిషన్ ఫంక్షనరీలను ఉద్దేశించి మాస్టర్ మాట్లాడుతూ "మాస్టర్‌గారిని ప్రేమించడం చాలా కష్టమైనదే కానీ అది అసాధ్యం కాదు" అన్నారు. మాస్టర్‌గారు తన గురుదేవులు బాబూజీ మహరాజ్ కొన్ని సంవత్సరాల క్రిందట చెప్పినట్లుగా ప్రేమ గురించి మనకు ఏ మాత్రం తెలియదని అన్నారు. ప్రేమనేది కేవలం సేవ చెయడం ద్వారా మాత్రమే వృద్ధి చెందుతుందని అన్నారు.

### వాలంటీర్ రిజిస్ట్రేషన్ డెస్క్

వాలంటీర్ డెస్క్ కు అలానే అన్ని విభాగాలకు వాలంటీర్లు పెద్ద సంఖ్యలో రావడం జరగసాగింది. ఇందులో సెక్యూరిటీ, కిచెన్, డైనింగ్ హాల్, క్యాంటీన్, ధ్యానమందిరం, ఆరోగ్యం, ట్రాన్స్‌పోర్ట్, శానిటేషన్, హౌస్ కీపింగ్ విభాగాలలో సరిపడినంత వాలంటీర్లు ఉన్నారు.

ఉత్సవ సంధర్భమంతటా అభ్యాసీలను సౌకర్యంగా ఉంచడానికి తిరుప్పూర్, సమీప సెంటర్ ల అభ్యాసీలు నిరంతరం శ్రమిస్తూ ఉన్నారు.

### ఉత్సవానికి సన్నాహాలు

ఉత్సవానికి రెండు నెలల ముందు నుండే భారతదేశం నలుమూలల నుండి అభ్యాసీలు ఉత్సవ ప్రాంగణానికి చేరుకుని ఏర్పాట్లలో నిమగ్నులైనారు.

♦జూన్ మొదటి వారంలో కేరళ నుండి వచ్చిన అభ్యాసీలు స్థలాన్ని శుభ్రపరుస్తూ అక్కడ ఉన్న అనవసరమైన ముళ్ళ పొదలను తొలగిస్తూ మాస్టర్ గారి కాటేజ్ ముందు వర్షపు నీరు పారడానికి ఒక డ్రైనేజ్ ను ఇటుకలను, అవసరమైన సామాగ్రిని తామే మోస్తూ నిర్మించారు. కిచెన్, టాయ్లెట్ శుభ్రపరచడం లో కూడా వారు తమ సహాయాన్ని అందించేవారు.

♦గుజరాత్ నుండి వచ్చిన వాలంటీర్లు జూలై మొదటి వారంలో ఈ పనులలో వచ్చి చేరారు. అక్కడ వాతావరణంలో మార్పు కళ్ళకు కనిపించసాగింది అలానే వాలంటీర్లలో కూడ అంతరంగ మార్పు



రాసాగింది.

♦గురుపూర్ణిమకు ముందుగా ఆంధ్రప్రదేశ్ వాలంటీర్లు తిరుప్పూర్‌కు చేరుకున్నారు. వాలంటీర్లు అందరూ తమ తమ పనులకు అంకితమయ్యారు. మరి కొందరు ఉత్సవ సమయంలో మాస్టర్ గారిని చూడడానికి ధ్యానమందిరానికి కూడా రాకుండా పనులలో నిమగ్నులైనారు.

♦తమిళనాడు తిరువన్నమలై, వెల్లూర్, ఎరోడ్, తిరుప్పూర్ సెంటర్ వాలంటీర్లు రాళ్ళను తొలగించి తివాచీలను పరవడం, వేదిక సమీపంలోని ముళ్లపొదలను తొలగించడం చేశారు. అక్కడ ఉన్న ఆధ్యాత్మిక వాతావరణం, పరిపూర్ణమైన నిశ్శబ్దం సృష్టింపబడి ఉండడం మరువలేని ఒక అనుభవంగా చెప్పవచ్చును.

♦కర్ణాటక నుండి వచ్చిన వాలంటీర్లు రవాణా సౌకర్యాన్ని నిర్వహిస్తూ ఉత్సవానికి నెల రోజుల ముందుగా తిరుప్పూర్‌కు వారాంతాలలో వచ్చే విధంగా ప్రణాళికలు వేసుకున్నారు. ఉత్సవ సంధర్భంగా డైనింగ్, సెక్యూరిటి , చిల్డ్రన్స్ సెంటర్, రిజిస్ట్రేషన్, మెడిటేషన్ హాల్, ఇంకా ఇతర విభాగాలలో వీరందరూ పని చేస్తూ కనిపించారు.

### పని జరుగుతున్న వాతావరణం

మాస్టర్‌గారి చేతులలో వాలంటీర్లు పరికరాలుగా ఉన్నట్లుగా ప్రతీ పనీ దానంతటగా కొనసాగసాగింది. సరళమైన జీవితాన్ని గడపడమనేది వాలంటిర్లకు అవగాహనకు వచ్చింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చినప్పటికీ వారందరి మధ్య ప్రేమ, సోదరభావం ఏర్పడింది. రాత్రి పగలు పనులు చేస్తున్నప్పటికీ వారిలోని మనోబలమూ, ఉత్సాహమూ ఏ మాత్రమూ తగ్గలేదు.

## సహజ్ పిక్నిక్ – అజ్మీర్, రాజస్థాన్



జూలై 10, 2011 నాడు సత్సంగం తరవాత అజ్మీర్, కిషన్‌గఢ్ నుండి దాదాపు అరవై మంది అభ్యాసీలు పుష్కర్‌కు పిక్నిక్‌కు వెళ్ళారు. ఒక అభ్యాసీ ఫార్మ్ హౌస్‌లో ఆ రోజంతా గడిపారు. సహజమార్గ సాధనలో ప్రాథమికాంశాలపై ఒక సదస్సుతో ఈ కార్యక్రమం ప్రారంభమయ్యింది. పాల్గొన్న సోదరీ సోదరులు సాధనపై తమ అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ చర్చల అనంతరం పాల్గొన్నవారు తమ ప్రశ్నలకు సమాధానాలు లభించడం ద్వారా ఆధ్యాత్మిక జీవితంలో నిగూఢమైన అంశాలను అర్థం చేసుకోగలిగారు. సాయంకాలం సత్సంగంతో ఈ కార్యక్రమం ముగిసింది.

సంపుటి 4, సంచిక 5 సెప్టెంబరు 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్



## యువ కార్యక్రమం, కోల్కతా

18 నుండి 30 సంవత్సరాల వయసున్న 26 మంది యువకులు ఉత్సాహంగా, ఆగష్టు 14, 15 తేదీల్లో నిర్వహించిన రెండు రోజుల యువ కార్యక్రమంలో పాల్గొన్నారు. క్లుప్తంగా పరిచయ కార్యక్రమం అయిన తరువాత, పాల్గొన్నవారందరూ తమ భండారా అనుభవాలను పంచుకున్నారు. ఈ చర్చలో అందరూ అంగీకరించిన విషయం ఏమిటంటే భండారా నుండి తిరిగి వచ్చిన తరువాత మారాలన్న స్ఫూర్తి చాలా తీవ్రంగా ఉంటుందీ అని. భండారాలోని ఆనందమయమైన, దివ్యమైన వాతావరణం వంటి వాతావరణాన్నే మన దైనందిక జీవనంలో కూడా సృష్టించుకోవాలన్న కోరికతో మొదలవుతుంది. ఆ స్ఫూర్తిని శాశ్వతమైన మార్పు వచ్చేలా తర్జుమా చెయ్యవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది.

సాయంకాలం సత్సంగం తరువాత అందరూ బాస్కెట్ బాల్ ఆటలో పాల్గొని, రాత్రి భోజనం తరువాత సినిమా చూడటంతో రోజును ముగించారు.

ఆ మరునాడు, కథల–ఆధారంగా నేర్చుకునే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీని ద్వారా మంచి పనులకీ, సుఖాన్ని కలిగించే పనులకీ మధ్య ఉండే ఉండే సంధిగ్ధతనూ, సుఖాన్ని కలిగించే పనుల్లో ఆసక్తి చూపించడం వల్ల చివరికి బాధలకు ఏ విధంగా గురవుతామో అన్న విషయం అర్థమయ్యేలా ఆలోచించటాన్ని ప్రోత్సహించడం జరిగింది.

ఆ తరువాత "లైఫ్ స్పేసెస్" అనే కార్యక్రమం ఒకటి జరిగింది. మనం నిత్య జీవితంలో ఈ ఖాళీల్లో ఏ విధంగా ప్రవర్తిస్తూంటామో, ఎన్ని రకాలైన ఖాళీలుంటాయో అన్న అంశాన్ని సమర్థవంతంగా చూపించింది, ఈ కార్యక్రమం. వీటిని కథానికలుగా కొన్ని టీమ్‌లుగా తయారై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సరదా, సంతోషం అన్నీ ఉన్నాయి, దానితో పాటుగా మన వ్యక్తిత్వంలో, మన జీవితంలో అన్ని ఖాళీల్లోనూ మన ఆధ్యాత్మిక, నైతిక విలువలను ఏ విధంగా ఇముడ్చుకోవాలో తెలిపింది ఈ కార్యక్రమం.

కార్యక్రమంలో చివరి అంశంగా పాల్గొన్నవారందరూ కూడా తమ సాధన సక్రమంగా లేకపోవడానికి గల కారణాలను ఆత్మావలోకనం చేసుకున్నారు, వాటిని ఏ విధంగా అధిగమించాలీ అన్న విషయంపై ఆలోచన చేసారు.

ఈ సెమినార్, అందరినీ తమ వ్యక్తిగత సాధన పట్ల చూపించవలసిన శ్రద్ధను గురించి, క్రమశిక్షణగా ఉండవలసిన అవసరం గురించి, ఇవన్నీ నిత్య జీవితంలో ఆచరణలో పెట్టవలసిన అవసరం గురించి తెలియజేసి ప్రోత్సాహించింది.

## యూత్ సెమినార్ ఘజియాబాద్

ఘజియాబాదులో జూన్ 10, 2011 న ఒక యూత్ సెమినార్ నిర్వహించారు. సుమారు యాభై అభ్యాసులు సజీవ మాస్టరు యొక్క అవసరం, వారి పాత్ర వంటి విషయాలను గురించి చర్చించారు. మాస్టర్లకు సంబంధించి ఎన్నో వాస్తవాలను, మిషన్ యొక్క చరిత్రను చర్చించారు. ఇతర కేంద్రాల్లో జరుగుతున్న యువత కార్యక్రమాలను గురించి కూడా మాట్లాడుకోటం జరిగింది. సహజ మార్గ సాధన సక్రమంగా చేయడం గురించి, ముఖ్యంగా నిర్మలీకరణ ప్రక్రియను లోతుగా అధ్యయనం చేయడం జరిగింది. స్వచ్ఛంద సేవను గురించి, అది ఎలా చెయ్యాలన్నదానిపై ఒక అద్భుతమైన ప్రెజెంటేషన్ యివ్వడం జరిగింది. ఆశ్రమ నిర్వహణలో నిత్యం అవసరమైన స్వచ్ఛంద సేవను గురించి చర్చించారు. యువకులు ఆశ్రమ నిర్వహణలో తమ పాత్రను గుర్తించి నిత్యం సేవలనందించటానికి ముందుకొచ్చారు.

## ఎఖోస్ న్యూస్‌లెటర్ పై క్విజ్

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో ఆగష్టు 15, 2011 న ఎఖోస్ న్యూస్‌లెటర్ పై క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. ముప్పై నిమిషాలలో ఆబ్జెక్టివ్ ప్రశ్నలకు సమాధానాలివ్వాలి. ఈ పోటీలో సరిగ్గా పాల్గొనటానికి, ఒక ఇరవై నిమిషాలు ఎఖోస్ న్యూస్‌లెటర్‌ను చదివే అవకాశం యివ్వడం జరిగింది. సుమారు ఇరవై మంది అభ్యాసులు పాల్గొన్నారు. ప్రతీ సరైన జవాబుకు ఐదు మార్కులు, జవాబు తప్పైతే ఐదు నెగటివ్ మార్కులు యివ్వడం జరిగింది. సో. అనుజ్, సో. ఎ.ఆర్. ఛత్రీవాలా మొదటి బహుమానం, రెండవ బహుమానం వరుసగా పొందారు. అభ్యాసులు ఎక్కువ సంఖ్యలో ఈ న్యూస్‌లెటర్‌ను చదవటానికి ప్రోత్సహించటానికి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తిరుప్పూరు భండారా యొక్క ప్రత్యేక న్యూస్‌లెటర్ సంచికను అందరూ ప్రశంసించారు.



సంపుటి 4, సంచిక 5 సెప్టెంబరు 2011
శ్రీ రామ చంద్ర మిషన్®
ఎఖోస్ ఇండియా న్యూస్‌లెటర్

# కాంతి కేంద్రం

## టిన్సుకియా ఆశ్రమం, అస్సాం





### మొదలు

చాలా చిన్న ఆశ్రమం అయినప్పటికీ కూడా, దేశంలో ప్రాచీనమైన ఆశ్రమాల్లో మూడవ స్థానం ఉంది, టిన్సుకియా ఆశ్రమానికి. గౌహాతీకి 480 కిలోమీటర్ల దూరంలో స్థితమై ఉంది. సమీప విమానాశ్రయం అయిన డిబ్రూగఢ్ నుండి ఒక గంట ప్రయాణం. టిన్సుకియా అస్సాం యొక్క వాణిజ్య రాజధాని, ఇక్కడ అస్సామీ, బెంగాలీ, హిందీ భాషలు మాట్లాడే మిశ్రమ జనాభా ఉన్నారు.

దివంగత సోదరులు కాశీరామ్ అగర్వాల్, మన సంస్థ మాజీ జాయింట్ సెక్రటరీ, ఈ టిన్సుకియాలోని మొట్టమొదటి అభ్యాసి. అభ్యాసీల సంఖ్య పెరుగుతూవుండటంతో, నగరం మధ్యలో 3500 చదరపు అడుగుల విస్తీర్ణంతో ఉండి చుట్టూ 4000 అడుగుల ఖాళీ స్థలం ఉన్న ఒక పాత గిడ్డంగిని ఏర్పాటుచేసుకోగలిగారు. ఆశ్రమం సెంట్రల్ బస్ స్టేషన్‌కు అతి దగ్గరగానూ, రైల్వే స్టేషన్‌కు 3 కిలోమీటర్ల దూరంలోనూ ఉన్నది.

### బాబూజీ మహారాజ్ చేసిన ప్రథమ కృషి

బాబూజీ మహారాజ్ టిన్సుకియా కేంద్రాన్ని మొట్టమొదటిసారి 1961 లో సందర్శించారు. ఆ రోజుల్లో రైల్లో ప్రయాణించి, బ్రహ్మపుత్ర నదిని నావ ద్వారా భారత దేశ ఈశాన్యానికి చేరవలసి వచ్చేది. ఆ తరువాత ఆయన 1965, 1968, 1969, 1970, 1971, 1973, 1975, 1977 ల్లో టిన్సుకియా వెళ్ళారు.

25 నవంబరు 1977న బాబూజీ మహారాజ్ ఆశ్రమ ఉద్ఘాటన చేసారు. ఇందులో దేశంలోని అన్ని ప్రాంతాలవారూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇలా అన్నారు, "ప్రాణాహుతి యొక్క పరిమళం లోపల నివాసం ఏర్పరచుకుంది, దీనిలో సందేహం లేదు, కాని ప్రేమ, భక్తి అనేవి మాత్రం విడిచిపెట్టడం జరుగుతోంది. ధ్యాన ప్రక్రియతో పాటుగా వీటిని కూడా లోపలుంచుకోటం అత్యవసరం. ఈ రెండు పార్శ్వాలనీ కలపడం అనేది చాలా అవసరం అని నొక్కి చెప్పవలసిన అవసరం నాకుంది, ఎందుకంటే సాధకుడు ఈ విధంగా చేయడం వల్ల తన లక్ష్యాన్ని త్వరితంగా చేరుకోగలుగుతాడు."

చారీజీ మహారాజ్ ఈ కేంద్రాన్ని 1985 లోనూ, 1986 లోనూ మరల 2002 లోనూ సందర్శించారు. 2002 లో టిన్సుకియా, డిగ్బోయి కేంద్రాలను సందర్శించినప్పుడు, దేశవిదేశాల నుండి సుమారు 700 అభ్యాసులు కూడా వచ్చారు. 25 నవంబరు 2002 న టిన్సుకియా ఆశ్రమ రజతోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో అస్సాం, ఇతర ఈశాన్య ప్రాంతం నుండి సుమారు 200 అభ్యాసులు పాల్గొన్నారు.

### ఆశ్రమ నవీకరణ

ఇంతకు ముందు ఆశ్రమం ఒక అంతస్థు సిమెంటు భవనం. దానిలో మాస్టరుగారి గది, వంటగది, డైనింగ్ ఏరియా, ఒక పచ్చని పెద్ద తోట ఉండేవి. మాస్టరుగారు అనుమతితో, మరొక అంతస్థు నిర్మించి ఆశ్రమాన్ని నవీకరించడం జరిగింది. వలంటీర్ల నిరంతర కృషి వలన, అభ్యాసుల విరాళాల ద్వారా లోపలి పనిని పద్దెనిమిది నెలల్లో పూర్తి







చేయడం సాధ్యపడింది. ఫలితంగా, లోపల స్తంభాల్లేకుండగా, మంచి గాలి, వెలుతురు ఉన్న 3600 చదరపు అడుగుల అందమైన ధ్యాన మందిరం ఏర్పాటయ్యింది. ఈ క్రొత్త సౌకర్యం, మాస్టరు గారి అనుమతితో ఫిబ్రవరి 2, 2011 నుండి వినియోగం ప్రారంభమయ్యింది.

## కార్యకలాపాలు

ప్రస్తుతం ఆశ్రమంలో ప్రతీ ఆదివారం సుమారు 125 అభ్యాసులు సత్సంగులో పాల్గొంటారు. టిన్సుకియా కేంద్రంలో యువత కార్యకలాపాలు క్రమక్రమంగా పెరుగుతున్నాయి. ఈ ఆశ్రమాన్ని వివిధ కార్యక్రమాలకు వినియోగించటం జరుగుతోంది – అభ్యాసి శిక్షణా కార్యక్రమాలకూ, పరిచయ కార్యక్రమాలకూ వగైరా, కేవలం టిన్సుకియా కేంద్రం వారే గాక చుట్టు ఉన్న కేంద్రాల అభ్యాసులు కూడా ఈ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారు. ఈ కేంద్రం అభ్యాసి గుర్తింపు కార్డుల పని, ప్రచురణల వితరణ, ఈశాన్య ప్రాంతానికి చెందిన అభ్యాసుల హాజరు పట్టికలను చూడటం వంటి కార్యక్రమాలను కూడా ఈ కేంద్రం చేపడుతోంది.

ఈ కేంద్రం ఈశాన్య ప్రాంత అభివృద్ధికి చాలా దోహదపడింది, ఫలితంగా చుట్టూ డిగ్బోయి, డోమ్‌డూమా, నహర్కటియా, డిబ్రూగఢ్, శిబ్‌సాగర్, జోర్హాట్, నజీరా, దులియాజాన్, జగుణ్, ఉత్తర లఖింపూర్ వంటి కేంద్రాలు తరువాత ఏర్పడ్డాయి. చిన్న ఆశ్రమం అయినప్పటికీ భారత ఈశాన్య ప్రాంతంలో సంస్థ అభివృద్ధిలో టిన్సుకియా చాలా ప్రముఖమైన పాత్ర వహిస్తూ వస్తోంది.






## ప్రిఫెక్టుల దక్షిణ కర్ణాటక పర్యటనా కార్యక్రమం




జూన్ 25–26, 2011 ల్లో దక్షిణ కర్ణాటకలోని అన్ని కేంద్రాలనూ సందర్శించే విధంగా ప్రిఫెక్టుల పర్యటనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత సిట్టింగులు, హోమ్ గాదరింగులూ, ఆదివారం పూర్తి రోజు కార్యక్రమాలు, అన్ని కేంద్రాల్లోనూ ఒకేసారి నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమాన్ని యాభై ఎనిమిది ప్రిఫెక్టులూ, వలంటీర్ల సహకారంతో 32 కేంద్రాలలో జరిగింది. జూన్ 25 వ తేదీన మొత్తం ముప్పై హోమ్ గాదరింగులు జరిగాయి. సాధనలోని వివిధ అంశాలను చర్చించడం, విపులంగా వివరంచడమూ జరిగింది. చాలా మంది సాధన ప్రారంభించటానికి మొగ్గు చూపారు.

జూన్ 26 తేదీన పూర్తి రోజు కార్యక్రమం భండారాకు ఏ విధంగా తయారవ్వాలో అన్న అంశంతో మొదలయ్యింది. ఆ తరువాత ప్రశ్నోత్తర కార్యక్రమం జరిగింది. ఆ తరువాత పిక్ అండ్ టాక్ కార్యక్రమంలో అభ్యాసులు చాలా ఉత్సాహం కనబరచారు.

ఈ కార్యక్రమాన్ని అందరూ స్వాగతించారు, హర్షించారు. పాల్గొన్న వారందరూ తమ సందేహాలను ప్రిఫెక్టుల ద్వారా నివృత్తి చేసుకునే అవకాశం లభించినందుకు ఆనందం వ్యక్తం చేసారు.

స్వచ్ఛందంగా తమ సేవలనందించిన అభ్యాసుల అంకిత భావం, నిబద్ధత ఈ కార్యక్రమ విజయానికి దారితీసింది.

**To download or subscribe to this newsletter, please visit http://www.sahajmarg.org/newsletter/india For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org**
© 2011 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved. "Shri Ram Chandra Mission", "Sahaj Marg", "SRCM", "Constant Remembrance" and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.This Newsletter is intended exclusively for the members of SRCM. The views expressed in the various articles are provided by various volunteers and are not necessarily those of SRCM.